19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 21 జూన్ 2025 పేజీలు : 8

### కలెక్టర్, అదనపు కలెక్టర్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన

## జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ

**జగిత్యాల జూన్ 20 (చురకలు న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నికవగా శుక్రవారం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన అధ్యక్షులు ద్యావర సంజీవ రాజు, ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు, కోశాధికారి మేన్నేని శ్రీనివాస్ రావు ల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ , అదనపు కలెక్టర్ బి. ఎస్ లత లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బి ఎస్ లత లు టీడబ్ల్యూజేఎఫ్ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫెడరేషన్ నాయకులు వారికి మహాసభ జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రేణికుంట శ్రీనివాస్, జిల్లా



ఉపాధ్యక్షులు రాగం రమేష్, పిప్పరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు మాణిక్యం గంగాధర్ పాల్గొన్నారు.

### మహిళలకు, చిన్నారులకు

## అండగా భరోసా కేంద్రాలు



**-బాధితులకు తక్షణమే సూచనలు , సలహాలు , సహాయం అందించాలి**

**-భరోసా సెంటర్ కల్పిస్తున్న సేవలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి**

**'భరోసా' కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ మహేష్ బి. గితే**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 20 :** లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ,పరిహారం ఇప్పించేవరకూ "భరోసా సెంటర్" అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ గారు అన్నారు.సిరిసిల్ల పట్టణ పరిధిలోని శ్రీనగర్ కాలనిలో ఉన్న భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ గారు శుక్రవారం రోజున సందర్శించి లైంగిక,భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్లో కల్పించే న్యాయ సలహాలు, సైకలాజికల్ కౌన్సెలింగ్, 2లో

## విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి






**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 20 :** విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలని, న్యాయ నిరూపణ జరగాలంటే సరైన,అధారాలు, నేర దర్యాప్తు చాల కీలకమైందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా స్దాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని గురువారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఎస్పీ ప్రారంభించారు. ఈ డ్యూటీ మీట్ లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి వివిద విబాగాలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్,హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ విభాగాల్లో, ఫోటో మరియు వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్విహించబడుతాయన్నారు. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానిక చక్కని వేదిక అన్నారు. ఈ యొక్క డ్యూటీ మీట్లో ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు. జాతీయ స్దాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ విజేతలకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రాలు,జాతీయ స్దాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. సంక్లిష్టమైన కేసులు 2లో

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**-జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 20:** సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. శుక్రవారం జగిత్యాల జిల్లా లింగంపేట్ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 3 నెలల పాటు పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పారిశుద్ధ్య కమిటీలలో వైద్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం చేయాలన్నారు. ఆశా కార్యకర్తల దగ్గర అన్ని విధాల మందులు జ్వరం దగ్గు సీజనల్ వ్యాధులు సంబంధించి ప్రజలకు అవసరమైన మేర అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ప్రతి శుక్రవారం గ్రామంలో 30 ఇండ్లు తిరిగి పూర్తి స్థాయిలో డ్రై డే పాటించేలా చూడాలని, గ్రామాలలో రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలన్నారు . జూన్ 25 నాటికి జిల్లాలోని అన్ని మండలాల్లో ఆర్ఎంఓలు సీజనల్ వ్యాధులకు అందించాల్సిన వైద్యం పట్ల సమావేశాలు నిర్వహించాలని, వైద్యశాఖ అధికారులు స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో అధికంగా కేసులు వచ్చిన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్‌లను జయప్రదం చేయాలి

**అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 20 :** జిల్లాలో ఈనెల 26 వరకు నిర్వహించనున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. ఈనెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పని చేస్తూ కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాల్లో, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని అన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని పాఠశాలల్లో ప్రదర్శించాలని, వివిధ టోల్ ఫ్రీ నెంబర్ లపై ప్రచారం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈ నెల 26 వరకు జిల్లాలో నిర్వహించనున్న ర్యాలీలు, అవగాహన సదస్సులు, ప్రచార 2లో

## ఓపెన్ జిమ్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 20 :** మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల మరియు వేంపేట గ్రామాల్లో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదర్ రావు మరియు సురేష్ రెడ్డి నిధులు పది లక్షల రూపాయలతో నిర్మించిన ఓపెన్ జిమ్ లను ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్..

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 20 :** రానున్న వర్షాకాల రోజుల్లో నిరంతర విద్యుత్ సరఫరా చేయడం కొరకు 11 కేవి గాంధీ నగర్ ఫీడార్ పై చెట్ల కొమ్మల తొలగింపు దృష్ట్యా శనివారం మధ్యాహ్నం 3:00 నుండి 5:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఈ రాజిరెడ్డి ఒ ప్రకటనలో తెలిపారు. తీన్ ఖని చౌరస్తా, పెద్ద మసీదు,కటికే వాడ,మంచి నీళ్ళ బావి,ఇస్లాం పుర, గాంధీనగర్, తెనుగువాడ, దగ్గులమ్మ గుడి,ఉస్మాన్ పుర,మహబూబ్,రహ్మత్ పుర,జెండా మహిళ,ప్యారా బాయ్, గోరేమియా, ఖిలా గడ్డ తులసి నగర్ ఏరియాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు గమనించి సహకరించగలరని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు భూమిపూజ

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో శుక్రవారం ఇటీవల ఇందిరమ్మ కమిటీ ద్వారా మంజూరు అయిన ఇంటి నిర్మాణం కోసం క్లస్టర్ అదికారి అఖిల్, స్థానిక ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల తో కలిసి లబ్దిదారులు భుమిపుజ చేసుకున్నారు. వేములకుర్తి లో 38 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగ,14 మంది లబ్దిదారులు భుమిపుజ చేసుకున్నారు. ఈకార్యక్రమంలో యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న, పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్, బుర్రి ముత్యం, గుమ్మల రమేష్, పెంట లింబద్రి, నాంపల్లి వెంకటాద్రి, తరి రామనుజం,మాలేపు శ్రీనివాస్, కోత్తుర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే బిజెపి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 20 :** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా వెల్గటూర్ మండలకేంద్రం వి ఎస్ ఆర్ గార్డెన్ లో శనివారం ఉదయం 7గం నుండి యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు మండల బిజెపి అధ్యక్షులు గోపతి జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### మహిళలకు, చిన్నారులకు
## అండగా భరోసా కేంద్రాలు

**మొదటి పేజీ తరువాయి...**వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు, మహి ళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి, పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే ఎవరి పరిధిలో వారు పనిచేస్తూ సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారులను,సిబ్బందిని ఆదేశించారు.భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు.ఎస్పీ వెంట డిసిర్బీ సి.ఐ నాగేశ్వరరావు, భరోసా కేంద్రం సిబ్బంది ఉన్నారు.

# గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 20:** గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. శుక్రవారం మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను శాలువాతో సత్కరించారు. అంతకు ముందు మండలంలోని మొగిలిపేట గ్రామంలో రాజ్యసభ ఎంపీ నిధుల నుంచి మంజూరైన రూ.5 లక్షలతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్, ఎంపిడివో శశిధర్ రెడ్డి, ఎంపీవో జగదీష్, మాజీ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తోట శ్రీనివాస్, దేవా మల్లయ్య, కదుర్క నర్సయ్య, కొమ్ముల జీవన్ రెడ్డి, బండి లింగస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### విధుల్లో రాణించాలంటే
## వృత్తి నైపుణ్యం సాధించాలి

**మొదటి పేజీ తరువాయి...** పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు. పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీలు వెంకటరమణ,రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, రఫీ ఖాన్, శ్రీధర్,సుధాకర్,కరుణాకర్,రవి,సురేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### నషా ముక్త్ భారత్ అభియాన్‌లను
## జయప్రదం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, సీఐ పుల్లయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ , సిడిపిఓ శ్రీమతి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి డిసిపిఓ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## కలుపుగోలు ఉండే వ్యక్తి జబ్బార్ ఖాన్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 20.** అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి జబ్బార్ ఖాన్ అని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డి ఎం వెంకట్ అన్నారు. జబ్బార్ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన గుండారంలో ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. శాలువాతో సత్కరించి కేక్ తినిపించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అందరితో కలిసి ఉంటూ అందరిని పలకరించే మంచి వ్యక్తిని పేర్కొన్నారు. ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ వేడుకల్లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బి ఎం మల్లెత్తుల శ్రీనివాస్, డిఓ కొట్టే భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మలను కలిసిన
## ఎమ్మెల్యే కవ్వంపల్లి



**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ జూన్ 20:** కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియామకమైన రాష్ట్ర వ్యవసాయశాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు.శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తో సచివాలయంలో మంత్రి తుమ్మలను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా అభివృద్ధి, రాజకీయ పరిస్థితుల గురించి వారితో చర్చించారు.

### గణేష్ అంత్యక్రియలో పాల్గొన్న
## ఆరేలి కొమురయ్య గౌడ్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 20 :** మావోయిస్టు అగ్ర నేత గాజర్ల రవి ఏలియాస్ గణేష్ అంత్యక్రియల్లో రామగిరి మండలం కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీపీ భర్త ఆరెల్లి కొమురయ్య గౌడ్ పాల్గొన్నారు. గాజర్ల రవిని కింటు కోరు ప్రాంతంలో ఎన్కౌంటర్ జరిగింది శుక్రవారం భూపాలపల్లి జిల్లా వెలిచాల గ్రామంలో అంత్యక్రియలు జరగగా కొమురయ్యతోపాటు మాజీ లు మరియు ప్రజాసంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొని గాజర్ల రవికి నివాళులు అర్పించారు. గాజర్ల రవి అమర్ హాయ్ అనే నినాదాలతో ఆ ప్రాంతం అంత దద్దరిల్లింది. పీడిత ప్రజల కోసం మూడు దశాబ్దాలుగా ఉద్యమంలో పోరాడిన వ్యక్తి గాజర్ల రవి అని పలువురు పేర్కొన్నారు. బూటపై ఎన్కౌంటర్లతో ఉద్యమాన్ని ఆపలేరని పలువురు పేర్కొన్నారు.

### ఘనంగా సీనియర్ జర్నలిస్టు
## పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 20** కమాన్ పూర్ మండల సీనియర్ పాత్రికేయుడు పెద్దపెల్లి జిల్లా యూనియన్ సహాయ కార్యదర్శి జబ్బార్ ఖాన్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పలువురు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. పలువురు స్వీట్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మురళీ మనోహర్ రావు, పిల్లి శేఖర్ ,నారగోని సతీష్, కోలేటి శివ, మేడగొని శేఖర్,మతిన్ ఖాన్, లల్లు, మల్యాల మహేష్, సజ్జు, దిల్లు, నజీబ్, జలీల్, గౌస్, జాకీర్ సోహెల్, షానవాజ్, నూరుద్దీన్ రఫిక్ మైను , సోనా, ఆశు, సాబీర్, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

**-అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా గుమ్మల గంగన్న**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్య వర్గం శుక్రవారం ఏర్పాటు జరిగింది. 16 కుల సంఘాల సభ్యుల సమావేశం అనతరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా గుమ్మల గంగన్న, ఉపధ్య క్షుడీగా దుంపెట మహేష్ ,కోశాధికారి గా పుప్పాల అశోక్,రెటర్ గా సందుపట్ల వేణుగోపాల్‌లు ఎకగ్రివంగా ఎన్ను కున్నారు.కార్యవర్గ సభ్యులుగా కల్లెడ నరేంధర్ ,బెజ్జరపు శ్రీనివాస్, అరె మల్లయ్య, లంక సురేష్, అక్కపెల్లి రాజేంధర్, మాలేపు రాకేష్, గోడిసెల వెంకటేష్, రెడ్డవేన రాజశేఖర్, బస రాజమల్లు,పట్నం రాములు,అల్లెపు చిన్న నర్సయ్య,ఇజాపు రాజగంగారాం లు నియమకం అయ్యారు. అనతరం గ్రామం లోని అతిపురతన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలయంలో ప్రత్యేక పుజలు నిర్వహించారు.నుతనంగా ఎన్నికైన సభ్యులను పలువురు అభి నందించి శుభాకాంక్షలు తెలిపారు.కాగ నుతనగా నియమకం అయిన కార్య వర్గం సవత్సరం పాటు పనిచేస్తుంది.

# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యవర్గం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 20 :** మెట్ పల్లి లయన్స్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు లయన్స్ సెకండ్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ గుంటుక చంద్ర ప్రకాష్ లయన్ పి డి జి అనంతుల శివప్రసాద్, రీజనల్ చైర్మన్ గుంటుక సురేష్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వడి నర్సింగారావు పాల్గొన్నారు.లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా వెల్మల శ్రీనివాసరావు సెక్రెటరీగా సురకంటి జైపాల్ రెడ్డి ట్రెజరర్‌గా వేములవాడ చంద్రశేఖర్‌ఈ ప్రమాణ స్వీకారం చేశారు.వీరిచే ముఖ్యఅతిథిగా లయన్స్ సెకండ్ డిస్టిక్ గవర్నర్ గుంటుక చంద్ర ప్రకాష్ లయన్స్ పిడిజి అనంతులశివప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించి మెట్పల్లి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. అనం తరం లయన్స్ గుంటుక చంద్రప్రకాష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలో ముందుంటుందని ప్రపంచంలో 210 దేశాలకు పైగా లయన్స్ క్లబ్ సేవలు చేస్తున్నారని ఇది పేదలకు ఉచిత కంటి శిబిరాలు వైద్య శిబిరాలు చేస్తూ ఉచిత సహాయాలు అందజేస్తుందని అన్నారు. పిడిజి అనంతల శివప్రసాద్ మాట్లాడు తూ ప్రపంచంలో సేవాభావంతో పనిచేసే సంస్థ మన లయన్స్ క్లబ్ ఇంట్రర్నేషనల్ అని మన తెలంగాణలో మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఉత్తమ సేవ కార్యక్రమంలో ముందుంటుందని ఇది సంతోషకరమైనదని వారు చేస్తున్న సేవకు లయన్స్ క్లబ్ తరఫున నేను వారిని అభినందిస్తున్నానని అన్నారు. నూతన అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ 17 సంవత్సరాల నుండి లయన్స్ క్లబ్ సేవలు అందిస్తుందని దీనికి ప్రభుత్వ పరంగా స్థలము కేటా యించాలని నర్సింగరావుని వినతి పత్రం అందించామని దానికి వారు సానుకూల స్పందన తెలియజేశారని అన్నారు.ముఖ్యఅతిథి జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ నేను కోరుట్ల మెట్పల్లి నియోజకవర్గాల్లో అన్ని గ్రామాలు తిరగానని అందులో లయన్స్ క్లబ్ సేవలు బాగున్నాయని చాలా మంది చెప్పారని వారి సేవలను పేద ప్రజలు మరవరని ఇటువంటి సేవ చేయడం లయన్స్ క్లబ్ వారికి చెందిం దని ఉచిత వైద్య శిబిరాలు ఉచిత కంటి శిబిరాలు పేద విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ పేదలకు చలికాలంలో చద్దర్లు పంపిణీ హాస్టల్లో వారి సదు పాయ ఫ్యాన్లుగాని ఇతర సామగ్రిని ఇవ్వడం చాలా మంచి కార్యక్రమం వారికి నా సంపూర్ణ మద్దతు ఉంటుం దని వారికి నా సహాయం ఎప్పుడు కావాలన్నా అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్‌సి గడ్డం శంకర్ రెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, సెక్రెటరీ గూండా రాకేష్, క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్, 2025-26 జోన్ చైర్మన్ లయన్ పోలీస్ శ్రీనివాస్, పాస్ట్ ప్రెసిడెంట్లు లయన్ దొంతుల ఆంజనేయులు,గంగుల మురళి,పోహార్ తుకారాం పాల్గొన్నారు.

# పెన్షన్ సవరణ బిల్లు రద్దుకు సంఘటితంగా ఉద్యమిస్తాం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 20 :** పెన్షన్లకు కోతలు పెట్టే కేంద్ర ప్రభుత్వం లోకసభలో ఆమోదించుకున్న పెన్షన్ సవరణ బిల్లు రద్దుకు సంఘటి తముగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసి యేషన్ జిల్లా సంఘ కార్యాలయంలో పాత పెన్షన్ దారులకు హాని చేసే బిల్లు సవరణ ను రద్దు చేసుకోవాలి అనే విషయంలో తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గురు వారం హైదరాబాద్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెగా మెమోరాండం ను సమర్పిస్తూ రాష్ట్రపతికి పంపాలని కోరామన్నారు.ఈ సందర్భంగా టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 2025-2026 ఆర్థిక బిల్లులో భాగంగా లోక సభలో గుట్టు చప్పుడు కాకుండా పెన్షన్ సవరణ బిల్లును కేంద్రం ఆమోదింపజేసు కోవడం పాత పెన్షన్ దారులకు గొడ్డలి పెట్టుగా పేర్కొన్నారు.పెన్షనర్లను పాత, కొత్త పెన్షన్ దారులుగా విడదీయడం ఈ బిల్లులోని ముఖ్యవిషయమన్నారు.ఈ బిల్లులోని సవరణల ద్వారా వేతన సవరణల ఫలితంగా వచ్చే లాభాలను వేతన కమిషన్ సిఫార్సులు అమలైన తేదీ తర్వాత పదవీవిరమణ పొందిన ఉద్యోగులకే వర్తిస్తాయి.ఆ తేదీకి ముం దు రిటైర్ అయిన పెన్షనర్లకు పేక మిషన్ చేసిన సిఫార్సు చేసిన లాభాలు వర్తించవు.పెన్షన్ హక్కులు,లాభాలు ఎవరికి వర్తించాలో ప్రభుత్వమే నిర్ణయి స్తుంది.పెన్షనర్లను పదవీవిరమణ తేదీ ఆధారంగా వేరు చేయడం ఆసమంజ సమని గతంలో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని,ఈ సవరణ బిల్లు ఆతీర్పును నిర్వీర్యం చేసేలా ప్రభుత్వంకు అధి కారం కల్పిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లు చట్ట రూపం లోకి రాగానే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తే పెన్షనర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన్లకు కోతలు పెట్టె కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లతో పాటు,అఖిల భారత స్థాయిలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు సంఘటి తమై దేశ వ్యాప్తంగా సుదీర్ఘ ఉద్యమాన్ని సాగించాల్సిన అవసరం ఉందని పెన్షన్ సవరణ బిల్లును రద్దు చేయాలని జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యద ర్శులు పూసాల ఆశోక్ రావు,కొయ్యడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు,జిల్లా, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ వితరణ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం లోని ఎస్సీ కాలనీ ఎంపీపిఎస్ ప్రాథమిక పాఠశాలకి విద్యర్థుల తాగునీటి సౌకర్యం కోసం ఇటివల కీ శే శ్రీ బర్మ నాగేష్ జ్ఞాపకార్థం నిర్వహించి క్రికెట్ టోర్నీలో గెలుపోందిన గోదూర్ రాయల్స్ క్రికెట్ జట్టు కు వచ్చిన బహుమతి రుపాయలతో విద్యర్థుల అవసరాలకోసం శుక్రవారం గ్రామంలో గోదుర్ గోదూర్ రాయల్స్ క్రికెట్ జట్టు సభ్యులు పాఠశాల కు వాటర్ ప్యూరిఫైడ్ అందచేశారు.ఈకార్యక్రమంలో క్రికెట్ జట్టు సభ్యులు గుదురు శ్రీకాంత్,పాఠశాల ఉపాధ్యాయులు శంకర్ , నాయకులు అంకతి రాజన్న,పెంట లింబద్రి, నాంపల్లి వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్లు నిర్మిస్తున్న ఘనత కాంగ్రెస్‌ది

**-షాకిర్ సిద్ధికి..**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,జూన్ 20 :** గతంలో పేదవారికి రోటి, మకాన్ అని మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరాగాంధీ నినాదించి పేద ప్రజలకు ఉచితంగా బియ్యాన్ని అందించి. ఇండ్లను నిర్మించి ఇచ్చిందని ఇందిరాగాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ పేరుతో ఇండ్లను మంజూరు చేస్తుందని. పేదవారికి ఇండ్లు నిర్మించే ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అర్బన్ కాలనీలో పేద ప్రజలకు మంజూరైన 21 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి షాకీర్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు దివ్య, ఏ ఈ లు తిరుపతి, శరత్, ఇంజనీర్ జాకీర్, సోయబ్, కాంగ్రెస్ నాయకులు మురళి, ఇరుగదిండ్ల శ్రీనివాస్, లక్ష్మమ్మ, లడ్డు, రాములు,పాల్గొన్నారు.

## ఇంటి వద్దకు వెళ్లి భీమ యోజన చెక్కు అందజేసిన బ్యాంకు మేనేజర్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 20 :** మండలం బండలింగాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్య కౌన్సిలర్లు బ్యాంకు స్కీం లపై అవగాహన పొంది తెలంగాణ గ్రామీణ బ్యాంకులో 435 రూపాయల ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన ఇన్సూరెన్స్ కట్టుకున్నారు, మెట్ పల్లి మండలం బండలింగాపూర్ గ్రామానికి చెందిన ముస్లిం కాలానికి చెందిన షేక్ అరిఫా గత నెల రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు, ఇట్టి విషయం కాలనీ వాసులు వచ్చి ఆర్థిక అక్షరాస్య కౌన్సిలర్లకు తెలియజేయడంతో స్పందించి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కి సమాచారం ఇవ్వడం ద్వారా వారు అడిగిన డాక్యుమెంట్ ఇవ్వడంతో, రెండు లక్షల ఇన్సూరెన్స్ షేక్ సాధులకు అందజేయడం జరిగింది, షాదుల్లా మూగవాడు గతంలో మేకల కాపరిగా ఉండేవారు, ఇప్పుడు ఆ డబ్బులతో 15 మేకలను, తన యొక్క కూతురికి లక్షల 50 వేల ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది, ఇట్టి విషయాన్ని ముస్లిం కాలనీ వాళ్లు నీరు పేదకుటుం బానికి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఉంగరాల కిరణ్ కుమార్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు నిగ రాజేష్ మ్యాదరి రాకేష్, రజిని, ముస్లిం కాలనీ ప్రజలు ఆనందం పాల్గొన్నారు.

# స్మశానవాటికను వినియోగంలోకి తేవాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 20 :** గోదావరి నది తీరంలో ఉన్న స్మశానవాటికలో అసౌకర్యాలను తొలగించి అందుబాటులోకి తీసుకు రావాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న ధర్మపురిలో ప్రతి మనిషి ఆఖరి ప్రయాణానికి నదీ తీరంలో సుమారు కోట్లు రూపాయలు వెచ్చించి నిర్మించిన స్మశాన వాటిక సరైన ఆలనా పాలనా లేక శిథిలావస్థకు చేరుకుందని, స్మశాన వాటికలోని మరుగుదొడ్లు గదులు టైల్స్ ఊడిపోయి నల్లాలు విరిగిపోయి ఉపయోగం లోకి లేకుండా ఉన్నాయని,అధికారుల సరైన పర్యవేక్షణ లేక ఆకతాయిలు స్మశాన వాటికలోని గదుల తలుపులు,కిటికీలు,అద్దాలు, ధ్వంసం చేశారు,గత రెండు రోజుల క్రితం బీదరికంతో అనారోగ్యంతో మరణించిన వ్యక్తిని స్మశానంలో ఉంచాల్సి వచ్చిందని,అదే స్మశాన వాటికలో ఇల్లు లేని,కిరాయి ఇళ్లలో ఉండే నిరుపేదల కుటుంబంలో ఎవరైనా మరణిస్తే వారు ఉండటం కోసం నిర్మించిన గది పూర్తిగా అపరిశుభ్రంగా, అసౌకర్యంగా ఉందన్నారు. ప్రభుత్వాలు కోట్లు రూపాయలు వెచ్చించి నిర్మించిన స్మశానవాటిక పాలకుల నిర్లక్ష్యం కారణంగా పూర్తిగా చెడిపోయిందని, ఇప్పటికైనా గదులు,బాత్ రూంలు మరమ్మత్తులు చేసి కిరాయి ఇళ్లలో నివసిస్తున్న, అభాగ్యులకు, నిరుపేదలకు ఉపయోగం లోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తిర్మందాస్ సత్యనారాయణ,సంగి మాధవ్, సీనియర్ నాయకులు. బండారి లక్ష్మణ్, పోగుల గుండయ్య , బెజ్జరాపు లవన్, స్తంభం కాడి శ్యామ్, ఉపాధ్యక్షులు అప్పం మల్లేష్, సుంకు మధు సుధన్,కార్యదర్శి, ఠాగూర్ రాకేష్, కోశాధికారి సంఘీ రాజేష్,శక్తి కేంద్రం ఇన్చార్జి తోట శ్రీనివాస్,ఆనందస్ నవీన్,దివిట్టి శ్రీధర్, కసెటి హరీష్,కాలకోట రాజు, బొల్లరపు ఈశ్వర్,కసెట్టి శివ సాయి,పాత నాగ రాజు శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

**-కోరుట్ల తహసిల్దార్ సిహెచ్ కృష్ణ చైతన్య**



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 20 :** జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు కోరుట్ల మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు కోరుట్ల తహసిల్దార్ సి హెచ్. కృష్ణ చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ఈ సదస్సులను ఏర్పాటు చేశారనీ మండలంలోని గ్రామాలలో రెవెన్యూ అధికారులు ప్రత్యక్షంగా గ్రామాలను సందర్శించి, రైతుల నుండి పెండింగ్‌లో ఉన్న భూసంబంధిత దరఖాస్తులను అన్ని ఆధారాలతో స్వీకరించారు అని పేర్కొన్నారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. భూభారతి చట్టం రైతులకు ఎంతో మేలు చేసే విధంగా రూపొందించబడిందని, భూసంబంధిత సమస్యల పరిష్కారంలో ఈ విధానానికి కీలక స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ ఫరూఖ్, ఆర్ఐ అమర్, రాజేందర్ రావు, కుమార్, వినోద్,వైశాలి,అనూష, వాసాల హరీష, రాములు, గంగాధర్, నాగార్జున, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాత శిశు ఆసుపత్రి
# పనులు త్వరగా పూర్తి చేయాలి



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 20 :** మాత శిశు ఆసుపత్రిలో మిగిలిన పనులు త్వరగా పూర్తి చేసి ప్రజల కు సౌకర్యాలు కల్పించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధర్మపురి మండలం కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం మరియు మాతా శిశు ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనుల ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం లోని 50 పడకల గదులను 100 పడకల గదులుగా మార్చిన భవనం నిర్మాణ పనులను పూర్తికాని పెండింగ్ పనులపై వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మాతా శిశువు ఆరోగ్య కేంద్రంలో నూతన ఏర్పాటుచేసిన 50 పడగల భవన నిర్మాణ పనులను పరిశీలించారు పూర్తి కాని పనులు ఉన్నట్లయితే వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులకు కాంపౌండ్ వాల్ విద్యుత్తు ప్లంబింగ్ లాంటివి పనులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట ధర్మపురి ఇన్చార్జ్ తహసిల్దార్ సుమన్,ఎంపీడీవో రవీందర్,ఆర్ఎంఓ రామకృష్ణరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 20 :** నీటి పారుదల శాఖ, భూసేకరణ అధికారులతో శుక్రవారం జగిత్యాలజిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగునీటి సమస్యలు ఉండకూడదని, జగిత్యాల జిల్లాలో వివిధ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ, పునరావాసం పనులని వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ భూసేకరణ , శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సంబంధించిన పెండింగ్ పనులతో పాటు ఇతర ప్రాజెక్టుల కింద ఉన్న మిగిలిన భూసేకరణ పనులపై సమీక్షించారు. వర్షాకాలంలో భారీ వర్షాలు కురవక ముందే అన్ని కాలువల రిపేర్ మరమ్మతు పనులని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టరు బిఎస్.లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ , జిల్లా ఇరిగేషన్ అధికారి, రమేష్ మరియు ఈ ఈ లు, డీ ఈ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యోగ ప్రతి ఒక్కరూ చెయ్యాలి

**-డాక్టర్ రాజు రత్నాకర్**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,జూన్ 20 :** యోగా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా ఈరోజు యోగా జలయుగ శిక్షకులు సైకాలజిస్ట్ డాక్టర్ గుండేటి రాజా రత్నాకర్ మెట్పల్లి శివారు ప్రాంతంలో ఉన్న సిమ్మింగ్ స్విమ్మింగ్ పూల్‌లో జల యోగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .శిక్షకులు డాక్టర్ రాజా రత్నాకర్ మాట్లాడుతూ యోగ ప్రతి ఒక్కరూ చేయాలని ఆరోగ్యవంతులుగా ఉండాలని జల యోగ ఇటువంటిది ఎంతో ప్రోత్సాహం ఉంటే గాని జలయోగ చేయడం కష్టమని దీనిని ఎవరికైనా శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఎవరైనా సంప్రదించి శిక్షణ తీసుకోవాలని అన్నారు. పట్టణంలోని పలువురు జల యోగా శిక్షణ చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# నూతన అభివృద్ధి, ఆలయ కమిటీల అధ్యక్షులకు సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన గుమ్మల గంగన్న, అలయకమిటి అధ్యక్షుడు నాంపల్లి వెంకటాద్రి లను సవత్సర కాలం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా చేసిన ఎడిపెళ్ళి గంగారెడ్డి లను శాలలతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు గుజ్జే గంగాధర్,అంకతి రాజన్న, దేశెట్టి రాజరెడ్డి,బుర్రి లక్ష్మీ నారయణ,గుమ్మల రమేష్,అంకతి రాజన్న,బుర్రి ముత్యం,పెంట మహేష్,గాందరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాసం



**చురకలు విలేకరి, ఎండపల్లి, జూన్ 20 :** ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ మంతెన రజిత ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 ఏళ్ల లోపు పిల్లలను చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, వనితలత ,అరుణశ్రీ ,ఏ లింగయ్య, కరొబార్ హరీష్,ఆశా వర్కర్ జమున,విమల, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే పట్టణాభివృద్ధి సాధ్యం

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 20 :** ప్రజల సహకారంతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 41వ వార్డులో రూ.25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపట్టణంలో అభివృద్ధి పనులు నాణ్యతతో జరుగుతున్నాయని, నాణ్యత లేని రోడ్ల నిర్మాణం చేపడితే చర్యలు తప్పవన్నారు. రూ.36 కోట్లతో అమృత్ కార్యక్రమంలో తాగునీటి పనులు.జరుగుతున్నాయని, జగిత్యాల పట్టణ అభివృద్ధికి రూ.70 కోట్ల నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఏన్నాడు లేని విధంగా జగిత్యాల పట్టణంలోని ప్రతి వార్డులో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, జగిత్యాల అభివృద్ధికి అధికారులు కూడా బాధ్యత వహించాలన్నారు. పట్టణ ప్రజలు లేఅవుట్ల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు గోలి శ్రీనివాస్, కప్పాల శ్రీకాంత్, బాలె శంకర్, రాజ్కుమార్, రాజు, ఏవో శ్రీనివాస్, ఏఈ శరణ్ తేజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురువాలని శివునికి జలాభిషేకం

**-గ్రామంలో కప్పతల్లి ఆటలు ఆడిన రైతులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 20 :** వానాకాలం సీజన్ ప్రారంభమై 25 రోజులు గ దుస్తున్న ఇప్పటి వరకు వర్షాలు కురవకపోవడం తో రైతులు వర్షాలు కురు వాలని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పురాతన శివాలయంలో ఆలయ ప్రధాన పూజారి రాచర్ల హనుమాన్ల శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం శివున్నీ జలదిగ్బం ధనం చేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి రాచర్ల హనుమానల్ల శర్మ మాట్లాడుతూ హిందూ సాంప్ర దాయం ప్రకారంగా ప్రతిఏటా గ్రామం లోని రైతులందరు వర్షాకాల సమయం లో వర్షాలు ఆలస్యం అయితే వర్షాలు సమృద్ధిగా కురువాలని చెరువులు కుంటలు నిండాలని పాడిపంట పిల్లా జెల్లా సల్లంగా చూడాలని కోరుతూ భగవంతుని ప్రార్థిస్తూ పురాతన శివాలయంలోని శివుని విగ్రహంతో పాటు ఆలయంలోని విగ్రహాలు అన్నిటిని గ్రామంలో వర్షాలు కురిసే అంతవరకు జలదిగ్బంధనం చేస్తారని ఆయన తెలిపారు.అలా చేస్తే వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురుస్తాయనేది రైతుల నమ్మకం అని ఆయన గుర్తు చేశారు, ఈ సందర్భంగా రైతులు గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి గంగా జలాలతో జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు రోకలి కి మధ్యల కొత్త బట్టలో కప్పతల్లిని కట్టి పసుపు కుంకుమ పువ్వులు అలంకరించి పురాతన శివాలయం నుండి కప్పతల్లి ఆటలు చిన్న పెద్ద తేడా లేకుండా ఆడుతూ పురాతన శివాలయంనుండి ఊరు ఊరంతా ఇంటింటికి వాడవాడ లా డప్పు చప్పులతో ఊరేగింపుగా వెళ్లారు, అక్కడ రైతు కుటుంబాలు తమ ఇంటి ముంగిటకి కప్పతల్లితో ఊరేగింపుగా వచ్చిన రైతులకు బిందెలతో నీటిని తీసుకొని కప్పతల్లికి దానిని వెనక ముందు ఎత్తుకుని కప్పతల్లి ఆటలు ఎంతో ఉత్సాహంగా ఆడుతున్న రైతులపై బిందెలతో నీళ్లు కుమ్మరిస్తారు,వానదేవున్ని వేడుకుంటూ కప్పతల్లి కప్పతల్లి,,,,,,,,, కడుపునిండా, ,,,,నీళ్లు పొయ్యి,,,ధనా ధనా దంచని ,,,,,,,,ముంతల పొగలు పొయ్యని,,,,,, అంటూ రైతులు కప్పతల్లి ఆటలు ఆడారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, రైతులు మద్దుల బాల్రెడ్డి, గుండాడి వెంకట్ రెడ్డి,పారిపెల్లి సంజీవరెడ్డి,సందుపట్ల లక్ష్మారెడ్డిరావుల ఎల్లారెడ్డి,రావుల ముత్యంరెడ్డి నేవూరి పోచయ్య గారి ప్రభాకర్ రెడ్డి,బాలయ్య గారి గోపాల్ రెడ్డి, బాలయ్య గారి పద్మారెడ్డి, కొంగరి బాల్రెడ్డి గన్న తిరుపతిరెడ్డి గన్న సాయి రెడ్డి , గోలి పెల్లి భాస్కర్ రెడ్డి,, గ్రామంలోని వివిధ కులాల కు చెందిన రైతులందరూ పాల్గొన్నారు.

# అతి వేగంతో నడుస్తున్న ఇసుక ట్రాక్టర్లు



**-భయం గుప్పెట్లో ప్రజలు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 20 :** రాంగ్ రూట్లో రయ్యి,,,, రయ్యి,, మంటూ ఇసుక ట్రాక్టర్లను డ్రైవర్లు మితి మీరిన వేగంతో నడుపు తుండడంతో ఏప్పుడు ఏమి జరుగుతుం దో తెలియని అయోమయా పరిస్థితులు ఎల్లారెడ్డిపేటలో నెలకొన్నాయి.దీంతో ప్రజలు భయందోళనకు గురి అవుతు న్నారు.ఎల్లారెడ్డిపేట మండలం పదిర, వెంకటాపూర్ అగ్రహారం గ్రామాలకు చెందిన ఓ ఇసుక ట్రాక్టర్ ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో మితిమీరిన వేగంతో రాంగ్ రూట్లో వెళ్లడంతో అక్కడున్న ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులక గురియ్యారు.రోజుకో ప్రమాదం జరిగిన ఇసుక ట్రాక్టర్ యజమానులకు భయం లేకుండాపోయిందని స్థానికులు అంటు న్నారు. దీనిపైన రెవెన్యూ అధికారులు పోలీస్ లు స్పందించి చర్యలు తీసుకో వాలని స్థానికులు కోరుతున్నారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పడితే లాభం లేదనే విషయాన్ని రెవెన్యూ పోలీస్ అధికారులు గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎంపీ కావ్యను కలిసిన సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్



**చురకలు ప్రతినిధి,హనుమకొండ జూన్ 20 :** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యను హనుమ కొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మర్యాద పూర్వకంగా కలసి పూలబొకే అంద జేశారు.ఈ సందర్భంగా ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్ ను విస్తృతపరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకెళ్లాలని బొచ్చు చందర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్, హనుమకొండ నియోజవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పరకాల ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్పెక్టర్ పి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిష్టయ్య, కొక్కిరాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



**చురకలు విలేకరి, బీర్ పూర్, జూన్ 20 :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బీర్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లైబ్రేరియన్ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పునర్నిర్మాణానికి వినతి



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 20 :** కోరుట్ల పట్టణంలోని 18వ వార్డులో మిషన్ భగీరథ పనుల వల్ల దెబ్బతిన్న సీసీ రోడ్డును వెంటనే పునర్నిర్మాణం చేయాలని కోరుతూ శుక్రవారం అడ్వకేట్ ఫసియుద్దీన్ మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో రోడ్డుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, పాదచారులు, బడి పిల్లలు, వృద్ధులు, వాహనదారులు రోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల ఆవేదనను గుర్తించి తానే స్వయంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు పేర్కొన్నారు.ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిన రోడ్లను వెంటనే మరమ్మతు చేసి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని మున్సిపల్ అధికారులను కోరారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 20 :** మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తుమ్మెనాలలో యూనియన్ డే సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ధర్మపురి శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, స్క్రిప్ట్ హ్యాండ్ రైటింగ్ బుక్స్ పంపిణీ చేశారు. కొండ వినయ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్ నరేష్, ఏఎం సంతోష్, హెడ్ క్యాషియర్ సప్తగిరి, బ్యాంకు స్టాఫ్ హరీష్, సాయికుమార్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశిట్టి శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు శిరీష మరియు అదే విధంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 20 :** ధర్మపురి మండలంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్న భోజన వంట సిబ్బందికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ధర్మపురి మెడికల్ ఆఫీసర్లు వెంకటేష్, ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ఫార్మాసిస్టు శృతి సైఫోద్దీన్, ఏఎన్ఎం రాజేశ్వరి చంద్రశేఖర్ లు ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిణి సీతలక్ష్మి మాట్లాడుతూ రోగనిర్ధారణ పరీక్షలు చేయించుకున్న వారు ఆరోగ్యాన్ని రక్షించు కోవచ్చన్నారు. 40 మంది వంట సిబ్బంది రోగ నిర్ధారణ పరీక్షలు చేసుకున్నారని, మిగిలిన వారికి సోమవారం ఆరోగ్య పరీక్షలు చేస్తారనిఈ అవకాశాన్ని మండలం లోని వంట సిబ్బంది ఉపయోగించుకో గలరని కోరారు.ఈ కార్యక్రమంలో సిఆర్పి లు సత్యనారాయణ,రాజు కుమారు, శ్రీనివాస్,ఎంఐఎస్ వనిత ,సీసీఓ శోభ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి

**-మానకొటండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 20 :** అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ద్వారా గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి పర్చేందుకు కృషి చేస్తున్నట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శుక్రవారం మానకొండూర్ మండలంలోని ఊటూరు,రంగపేట,లక్ష్మీపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో వివిధ శాఖల ద్వారా నిధులు మంజూరు చేయిస్తున్నట్టు చెప్పారు. చేపట్టిన పనుల్లో జాప్యం జరగకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేసి తీరుతామని



ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం,200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకం దారులకు ఉచిత విద్యుత్,రైతుబంధు,రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి హామీలను ఇప్పటికే అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రజల నుంచి డిమాండ్ లేనప్పటికీ వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నదని ఆయన చెప్పారు. త్వరలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతీ యువకులకు రుణాలు ఇప్పించే కార్యక్రమాన్ని చేపడుతుందని ఆయన వివరించారు. ఆ వెనువెంటనే కొత్త రేషన్ కార్డులు,కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టనున్నదని ఆయన చెప్పారు.

**పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

మానకొండూర్ మండలం ఊటూరు గ్రామంలో జడ్పీ నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రైన్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రారంభించారు. అలాగే ఎన్ఆర్ఈజీఏ నిధులు రూ.75 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును,ఎస్సీ కాలనీలో ఎస్డీఎఫ్ నిధులు రూ.8 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ప్రారంభిస్తారు. రంగపేట గ్రామంలో ఎన్ఆర్ఈజీఏ కింద 25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. లక్ష్మీపూర్ గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, పంచాయతీరాజ్ డీఈ రవిప్రసాద్, ఏఈ వెంకన్న, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,ద్యావ శ్రీనివాస్ రెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాస రావు, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి,గోపు శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, కోండ్ర సురేష్, కనకం అశోక్, బి.సునీల్, ఎడ్ల సతీష్, ఎం.నాగిరెడ్డి,చంద్రారెడ్డి,గొల్లెన కొమురయ్య,సాయిరిదేవయ్య,మల్లలి కార్జున్,కనకంకుమార్ పాల్గొన్నారు.

# అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యా బోధన

**-ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు ప్రారంభం**

**చురకలు విలేకరి వీణవంక జూన్ 20 :** వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 2025 ౹26. గాను ఎంపీసీ,బైపీసీ, సిఇసి. గ్రూపులలో ప్రవేశాలు ప్రారంభమైనవి. అని ప్రిన్సిపాల్ కే. రాజి రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉచిత విద్య ఉచిత




పాఠ్యపుస్తకాలు. ఉచిత ప్రవేశం. కలదని ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి పాసైన విద్యార్థులను ఇంటింటికి వెళ్లి కలిసి కళాశాలలో చేరే విధంగా ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ గ్రూపు పాసైన విద్యార్థిని విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఉచితంగా పొందడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ఎన్. రామ్మోహన్, అధ్యాపకులు సిహెచ్ భాస్కర్, బి. రవీందర్, ఓ.కత్తెర శాల. పీ.కల్పన ఏం.శైలజ,కే.శోభన్ బాబు, ఏ.జైపాల్ రెడ్డి, పి సుమలత, కే.కరుణ,స్వప్న బోధనేతర సిబ్బంది ఎండి జమీల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 11రెవెన్యూ గ్రామాల్లో ముగిసిన రెవిన్యూ సదస్సులు

**-మండల వ్యాప్తంగా 2589దరఖాస్తుల స్వీకరణ**
**60శాతం సాదాబైనామా దరఖాస్తులు**
**-విలేకరుల సమావేశంలో చిగురుమామిడి తహాశీల్దార్ ముద్దసాని రమేష్ వెల్లడి**

**చురకలు విలేఖరి చిగురుమామిడి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులు శుక్రవారంతో మండలంలో విజయవంతంగా ముగిసాయి. ఈనెల




మూడు నుండి 20వరకు మండలంలోని 11రెవెన్యూ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులను తహసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా 2589దరఖాస్తులను భూసమస్యలు ఉన్న రైతుల నుండి స్వీకరించినట్లు తెలిపారు. ఇందులో దాదాపు 60శాతం దరఖాస్తులు సాదాబైనామ కోసమే రైతులు దరఖాస్తు చేసుకున్నారని తహసిల్దార్ పేర్కొన్నారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15లోపూ మోకపై విచారణ జరిపి,రెవెన్యూ రికార్డుల్లో పరిశీలించి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోపోతే ఈనెల 23నుండి తాహాశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు. రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదని దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని,మీ సేవల ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఉల్లంపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 106 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. భూభారతి రెవెన్యూ సదస్సులు విజయవంతంగా ముగిసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి తహసిల్దార్ రమేష్ ధన్యవాదాలు తెలిపారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం నిరంతరం పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ తాడ స్వరూప రాణి,ఆర్ఐ అరుణ్, రైతులు కానవేని శివకుమార్,జేరిపోతుల శ్రీనివాస్,కొత్త తిరుపతి,రెవిన్యూ ఉద్యోగులు,రైతులు పాల్గొన్నారు.

## బీసీ డిగ్రీ గురుకులంలో స్పాట్ అడ్మిషన్స్ దరఖాస్తు చేసుకోవాలి

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 20 :** జగిత్యాల జిల్లా ధర్మపురిలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం డిగ్రీ ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ రాధకిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలలో బీఎస్సీ (ఎంపీసీఎస్, ఏం. ఎస్. టి. సి. ఎస్., ఎంపీసీ, బి జెడ్ సి ), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్) మరియు బిఏ (ఇ.పి.ఎస్) గ్రూపులలో ఖాళీలు ఉన్నాయని, ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అన్ని ధ్రువపత్రాలతో ధర్మపురి లోని మహాత్మా జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాలలో జరుగు స్పాట్ కౌన్సిలింగ్ కు ఈనెల 25వ తేదీ లోపు హాజరు కాగలరని కోరారు. ఈ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉచిత వసతులు, టెక్స్ట్ బుక్స్, నోటుబుక్స్, గ్రంథాలయ సౌకర్యం, అధునాతన లాబరేటరీలు, కంప్యూటర్ ల్యాబ్, ఫిజికల్ ఎడ్యుకేషన్, పీజీ కోచింగ్, మరియు ఎంప్లాయ బులిటీ స్కిల్స్ అనుభవజ్ఞులైన ఆధ్యాపకులచే నేర్పించబడుతుందన్నారు. 8019429413,9676967706,9573227028, 9948452025, 8099501214, నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ రాధకిషన్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఉచిత వైద్య సేవలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 20 :** లయన్స్ క్లబ్ సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 300 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు రేకుర్తి హాస్పిటల్ వైద్యులచే జరిపి 50మందికి ఆపరేషన్ నిమిత్తం ఉచిత ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి రేకుర్తి హాస్పిటల్‌కు తీసుకెళ్తామని క్లబ్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గూండా రాకేష్, క్యాషియర్ నాంపల్లి వేణుగోపాల్,వెల్మల శ్రీనివాసరావు,మద్రి భాస్కర్,ఆల్ రౌండర్ గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడే బిజెపి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 20 :** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా వెల్గటూర్ మండలకేంద్రం వి ఎస్ ఆర్ గార్డెన్ లో శనివారం ఉదయం 7గం నుండి యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు మండల బిజెపి అధ్యక్షులు గోపతి జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన ఉద్యోగులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 20 :** ఉద్యోగుల జెఎసి చైర్మన్ మారం జగదీశ్వర్, కన్వీనర్ శ్రీనివాస్ రావు, కో చైర్మన్ వంగ రవీందర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు శుక్రవారం హైద్రాబాద్లో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్లు, ఎంపిడివోల తిరిగి బదిలీల గురించి చర్చించారు. రెండు శాఖల్లో తహసీల్దార్లు, ఎంపిడివోల బదిలీలకు నోట్సు పంపించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారని, ఎన్నికల బదిలీలు పూర్తయ్యే వరకు జెఎసి ఆధ్వర్యంలో కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ట్రెసా అధ్యక్షుడు వకీల్ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో

# ఉచిత, రాయితీ విద్యను అందించాలి

**-సానుకూలంగా స్పందించి అమలకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 20 :** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత, రాయితీ విద్యను అందించాలని టీయూడబ్ల్యూజే(హెచ్143) ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అంకరి ప్రకాశ్, టీయూడబ్ల్యూజే(హెచ్143) జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్‌లు కోరారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 451 మంది అక్రిడేటెడ్ జర్నలిస్టులు మరో 200ల మంది వరకు నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులున్నారన్నారు. ప్రతీ ఏడాది జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాల ల్లో ఫీజు రాయితీని కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ నుంచి సర్క్?యులర్ ఇస్తున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లల్లో ఒకరికి ఉచితం, మరోకరికి 50శాతం రాయితీ కల్పిస్తూ సర్క్?యులర్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రతీ జర్నలిస్టు కుటుంబంలో ఇద్దరు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఈ విధానం అమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను వారు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యా శాఖ అధికారుల తో మట్లాడారు.జర్నలిస్టు పిల్లలకు ఉచిత, రాయితీ విద్య అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యూజే(హెచ్ 143) నాయకులు అర్కూటి మల్లేష్, చిలారాపు కిషన్, తిరి తిరుపతిగౌడ్, మేకల సంతోష్, తిరి సుధాకర్, అనకట్ల ప్రసాద్, తూర్పాటి శ్రీనివాస్, కోయ్యడ తిరుపతియాదవ్, కత్తెర్ల తిరుపతిలు పాల్గొన్నారు.

# ఒలింపిక్ స్ఫూర్తిని కొనసాగించాలి

**-క్రీడల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం**
**-వచ్చే యేడాది అందుబాటులోకి స్పోర్ట్స్ వర్సిటీ**
**-'శాట్' ఛైర్మన్ శివసేనా రెడ్డి**
**ఘనంగా ఒలింపిక్ డే రన్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 20 :** క్రీడల పట్ల అవగాహన కల్పిస్తూ పతకాల సాధనే లక్ష్యమైన ఒలింపిక్ స్ఫూర్తిని యువతలో రగిలించాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీల సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ లో శుక్రవారం ఒలింపిక్ డే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శివసేన రెడ్డి మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి క్రీడాకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 860 కోట్లతో విస్తృత కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలో సరికొత్త క్రీడా వాతావరణాన్ని నెలకొల్పేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. దాతలు ముందుకు వచ్చి అందిస్తే వారి పేరును ఆ మైదానాలకు పెట్టనున్నట్లు తెలిపారు.ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.అంతర్జాతీయ వేదికలపై తెలంగాణ క్రీడాకారులు రాణించేందుకు సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగిస్తూ పతకాలు సాధించేందుకు కొత్తగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పుతుందన్నారు.వచ్చే యేడాది ఈ స్పోర్ట్స్ యూనివర్సిటీ అందుబాటులోకి వస్తుందని తెలిపారు.జిల్లా మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారు కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకై 25లక్షలు మంజూరు చేసినారు,స్టేడియం అభివృద్ధికై జిల్లా కలెక్టర్ గారు తమ వంతు సహకారం అందించారని తెలిపారు.సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఒలింపిక్ డే రన్ యువతలో నూతన ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు.'సుడా' పరిధిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు చెప్పారు. క్రీడా మౌలిక సదుపాయాల నిమిత్తం సుడా ద్వారా రూ.పది లక్షలు జిల్లా స్పోర్ట్స్అథారి టీకి అందించినట్లు చెప్పారు.ఈ రన్‌లో పాల్గొన్న క్రీడాకారులకు సుడా తరపున టీషర్ట్స్ మరియు క్యాప్స్‌లను అందించినట్లు చెప్పారు.ఒలింపిక్ ఆశయాలను ముందు తరాల వారికి అందించాలని సంకల్పంతో ఈ ఒలంపిక్ డే నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, జిల్లాలోని క్రీడా సంఘాలు, వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో ప్రతి ఏడాది విజయవంతంగా ఈ రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చిన క్రీడలో శిక్షణ పొందాలన్నారు. అనంతరం అతిథులు టార్చ్‌ను వెలిగించి క్రీడా జ్యోతిని చేతబూని రన్‌ను ప్రారంభించారు. అంబేద్కర్ స్టేడియం నుండి భగత్ నగర్, కలెక్టరేట్, తెలంగాణ చౌక్ నుండి తిరిగి స్టేడియం వరకు ఈ రన్ ఉత్సాహంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఆర్టిఏ సభ్యులు పడాల రాహులు, ఎన్సిసి కమాండెంట్ ఆఫీసర్ కల్నల్ జయంత్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ కృష్ణ , ఆర్డీవో మహేశ్వర్, జిల్లా క్రీడలు యువజన శాఖఅధికారి శ్రీనివాస్,జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం మొండయ్య, ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ బుర్ర మధుసూదన్ రెడ్డి , ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి,కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి,జిల్లా పెటా అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యద ర్శులు బాబు శ్రీనివాస్ , ఆడెపు శ్రీనివాస్, శంకరయ్య ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్ వ్యాయామ ఉపాధ్యాయులు వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, జిల్లా ప్రైవేట్ పీఈటీల సంఘ బాధ్యులు, స్పోర్ట్స్ స్కూల్ తో పాటు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఆర్మీ బెటాలియన్ , ఎన్సీసీ కేడేట్లు దాదాపు 1000 మంది ఈ రన్ లో పాల్గొన్నారు.



# ఘనంగా సీనియర్ జర్నలిస్టు పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 20 :** కమాన్ పూర్ మండల సీనియర్ పాత్రికేయుడు పెద్దపెల్లి జిల్లా యూనియన్ సహాయ కార్యదర్శి జబ్బార్ ఖాన్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.పలువురు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. పలువురు స్వీట్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మురళీ మనోహర్ రావు, పిల్లి శేఖర్,నారగోని సతీష్,కోలేటి శివ, మేడగొని శేఖర్,మతిన్ ఖాన్, లల్లు, మల్యాల మహేష్, సజ్జు, దిల్లు, నజీబ్, జలీల్, గౌస్,జాకీర్ సోహెల్,షానవాజ్, నూరుద్దీన్ రఫిక్ మైను,సోనా,ఆశు, సాబీర్,సుభాన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని ఆరికట్టాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 20 :** ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని ఆరికట్టాలని, ప్రైవేట్ విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా మారాయని బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గోపనవేని రమేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా పుస్తకాలు, నోట్ బుక్స్, టై, బెల్టుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయాలు దోచుకుంటున్నారన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని ఆరికట్టాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు.

## పాఠశాలకు టివి బహుకరణ




**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 20 :** కోరుట్ల పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ వారి ఆధ్వర్యంలో విద్యార్థుల సౌకర్యార్థం విని బహుకరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు పోతని శ్రీలత మాట్లాడుతూ శిశు మందిరాలు ఎంతో అభివృద్ధి చేయాలని, దేశ సంస్కృతి సంప్రదాయాలతో పాటు దైవ,దేశ భక్తిని పాఠశాలల్లో చేర్పిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో అనంతుల శివప్రసాద్,గుంటుక చంద్రప్రకాష్, పోతని ప్రవీణ్ కుమార్, ఆడెపు కమల. అల్లాడి శోభ, అల్లాడి ప్రవీణ్, ఆడెపు మధు, గుటుంక సురేష్ బాబు, రమ్య, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలిసిన జిల్లా నాయకులు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 20 :** నూతనంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తుమ్మల నాగేశ్వర్ రావు ను సచివాలయంలో జిల్లా నాయకులు డిసిసి అధ్యక్షులు మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ,సుడా ఛైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సత్తు మల్లేశం కలిసారు. జిల్లాలోని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మరియు వివిధ అంశాలపై చర్చించారు.

## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు




**చురకలు విలేఖరి వీణవంక జూన్ 20 :** వీణవంక మండల కేంద్రంలో పాటు గ్రామాలలో మావోయిస్టుల బంద్ కారణంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి వీణవంక, రెడ్డిపల్లి, అచ్చంపల్లి గ్రామాల వద్ద విస్తృత స్థాయిలో వాహనాలను తనిఖీ చేశారు. వీరి వెంట సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెల్లో నిలిచిపోతున్న శ్రీధర్ బాబు

## -కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ పంపిణీకి సిద్ధం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 20 :** సిఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సిఎంఆర్ఎఫ్ 160 చెక్కులు,కల్యాణ లక్ష్మి 200 చెక్కులను నేరుగా లబ్ధిదారులకే అందజేతతో మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు లబ్ధిదారులు తెలుపు తున్నారు.మంథని డివిజన్ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి, కల్యాణ లక్ష్మి చెక్కులకు గాను 2 కోట్ల 55 లక్షల 96 వేల 7 వందల రూపాయలు విలువచేసే చెక్కులను రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు శుక్రవారం మంజూరు చేయించారు.మంథని నియోజకవర్గంలోని ప్రజలు అనారోగ్యం తో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నవారిక ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ ఎఫ్ చెక్కులను మంజూరు చేపించారు. పెద్దపల్లి జిల్లాలోని మంథని, ముత్తారం, రామగిరి,కమాన్‌పూర్,పాలకుర్తి మరి యు ఇతర మండలాలకు సంబంధిం చిన సిఎంఆర్ఎఫ్ 160 చెక్కులకు గాను 55 లక్షల73వేల 5 వందల రూపాయలు,కల్యాణ లక్ష్మి 200 చెక్కులకు గాను 2 కోట్ల 23 వేల 2 వందల రూపాయలు మంజూర య్యా యి.మంథని మండలంలో కళ్యాణలక్ష్మి 79 చెక్కులు, సీఎంఆర్ఎఫ్ 45 చెక్కులు,ముత్తారం మండలంలో కళ్యాణలక్ష్మి 30 చెక్కులు, సీఎంఆర్ఎఫ్ 38 చెక్కులు ,రామగిరి మండలంలో కళ్యాణలక్ష్మి 46 చెక్కులు, సీఎంఆర్ఎఫ్ 28 చెక్కులు ,కమాన్ పూర్ మండలం లో కళ్యాణలక్ష్మి 45 చెక్కులు, సీఎంఆర్ ఎఫ్ 32 చెక్కులు, పాలకుర్తి మండలంలో సీఎంఆర్ఎఫ్ 8 చెక్కులు, ఇతర మండ లాలకు సంబంధించి సీఎంఆర్ఎఫ్ 9 చెక్కులు మంజూర య్యాయి.21వ తేదీ శని వారం ఉదయం పాలకుర్తి మండలం లోని కన్నాల రానాపూర్, మధ్యాహ్నం కమాన్ పూర్ - లింగాల, శాలపల్లి, నాగారం, పెంచికల్ పేట,రొంపికుంట, జూలపల్లి,గొల్లపల్లి,గుండారం, కమా న్పూర్ కిష్టం పల్లి గ్రామాలలో,తేది 24 వ తేది ఉదయం 10 గంటల నుండి ముత్తారం మండలంలోని లక్కారం, ముత్తారం, మచ్చుపేట, పోతారం, పారు పల్లి, దర్యాపూర్, జిల్లాల పల్లి, ఖమ్మం పల్లి, ఇప్పలపల్లి, అడవి శ్రీరాంపూర్ గ్రామాలలో,తేది 26 వ తేది ఉదయం 10 గంటల నుండి రామగిరి మండలం లోని గ్రామాలు కలవచర్ల, రత్నాపూర్, పన్నూరు, నాగేపల్లి, బుధవారం పేట, బేగంపేట,సుందిళ్ల,ముత్యాల, చందనా పూర్, జల్లారం, వెంకట్రావుపల్లి, నవబు పేట గ్రామాలలో, తేది28నాడు మంథని మండలంలోని అడవి సోమనపల్లి, నాగేపల్లి, వెంకటాపూర్, అరెంద, బట్టుపల్లి, గద్దలపల్లి, ఎగ్లాస్పూర్, సురయ్యపల్లి, కాకర్లపల్లి, రచ్చపల్లి, గోపాల్ పూర్, గంగాపురి, లక్కపూర్, పుట్టపాక, గుంజపడుగు, నాగారం, మల్లేపల్లి, కన్నాల, సిరిపురం,చల్లపల్లి, చిల్లపల్లి,పోతారం,విలోచవరం గ్రామాల లో చెక్కులను నేరుగా లబ్ధిదారులకే ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంత్రి వ్యక్తిగత సహాయకుడు ఆకుల చంద్రశేఖర్ స్వయంగా వెళ్లి అందించనున్నారు. దీంతో చెక్కులు మంజూరైన లబ్ధిదారులు మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# 56వ డివిజన్ భాగ్యనగర్‌లో బిజెపి రచ్చబండ

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 20 :** కరీంనగర్ నగర బిజెపి పశ్చిమ జోన్లోని 56 వ డివిజన్, 37వ డివిజన్ శక్తి కేంద్రం ఇన్చార్జిలు ఏన్నం ప్రకాష్, వరాల దేవేందర్ ఆధ్వర్యంలో శనివారం భాగ్యనగర్ లో రచ్చబండ సమావేశం నిర్వహించారు,ఈ సమావేశ ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ శానగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనలో భారతదేశం ప్రపంచం లోనే శక్తివంతమైన దేశంగా, వేగంగా అభివృద్ధి చెందుతూ దేశ ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న మోడీ గారికి భారత ప్రజలు జేజేలు పలుకుతున్నారని తెలిపారు, పశ్చిమ జోన్ మాజీ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి ,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని అన్నారు, ఎన్నం ప్రకాష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవలని బూత్ స్థాయి నుండి కార్యకర్తలు కష్టపడి పని చేయాలని తెలిపారు.సమావేశంలో సీనియర్ కార్య



కర్తలు బండారీ శ్రీనివాస్,కొంగల రాజిరెడ్డి,పాశం నరసింహారెడ్డి, బూత్ అధ్యక్షులు గోలి సత్యనారాయణ రెడ్డి, గాదగోని రమేష్,ఆకారపు శ్రీనివాసరెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజు, మెరుగు పరశు రాము, వంగల రవీందర్, ముదిగంటి ప్రవీణ్, కుసుంబ ఆదర్శ్, మురళి మనోహర్,తాడూరిబ్రహ్మం పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు చక చక నిర్మాణం పనులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 20 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో 95మంది ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా 65 ఇందిరమ్మ ఇల్లుకు మాత్రమే నిర్మాణం పనులు చకచకా జరుగు తున్నాయి.నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు, అంబే ద్కర్ నగర్లో బేస్మెట్ వరకు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు మొరం మట్టి అవసరం ఉందని మొరమట్టి లేక నిర్మాణం పనులు నిలిచిపోయాయని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని తహసిల్దార్ సుజాతకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిళ్ళ లింగం గౌడ్, బండారి బాల్రెడ్డి, నంది కిషన్, లు విన్నవించగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అనుమతులు తీసుకుంటామన్నారు. కిసాన్దాస్ పేట గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీక్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయగా ఈ కార్యక్రమంలో ఎడ్ల రాజ్ కుమార్ గంట వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## శీను బాబుని సన్మానించిన

# మాజీ గ్రంథాలయ డైరెక్టర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 20 :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దుద్దిళ్ల శీను బాబును పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఇజ్జగిరిలో రాజులడ్డు శుక్ర వారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దుద్దిళ్ల. శ్రీనుబాబుని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఇజ్జగిరి.రాజు,బర్ల.రాజు, ముత్తారం కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి అనవేన.తిరుపతి,ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలి అని మనస్ఫూర్తిగా హృదయపూర్వక శు భాకాంక్షలు తెలపడం జరిగింది. దుద్దిళ్ల శ్రీను బాబు కూడా కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం అని, త్వరలో వచ్చే ఎలక్షన్ లో, నామినేటెడ్ పోస్ట్ లలో కూడా అందరికి అన్ని రకాలుగా న్యాయం చేస్తాం అని హామీ ఇచ్చారు.

## బిజెపి సీనియర్ నాయకులు

# నేవూరి దేవేందర్ రెడ్డి ప్రథమ వర్ధంతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 20 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు స్వర్గీయ కీర్తిశేషులు నేవూరి దేవేందర్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం బిజెపి మం డల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తన ఇంటివద్ద బిజెపి పార్టీ శ్రేణులు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వర్గీయ కీర్తిశేషులు నేవూరి దేవేందర్ రెడ్డి చిత్రపటానికి బిజెపి శ్రేణులు పూలమానులేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రేపాక రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు స్వర్గీయ బిజెపి సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన కుటుంబానికి బీజేపీ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు, ఈ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బిజెపి పార్టీ ప్రతినిధి అనూస్ యాదవ్ , జిల్లా నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డి, చల్ల సత్యం రెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు నంది నరేష్, గాజుల దాస్, వంగ శ్రీకాంత్ రెడ్డి, దీటి నరసయ్య,యమగొండ కిష్టారెడ్డి, తన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నేడే బి ఆర్ ఎస్ ధర్మపురి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 20 :** ధర్మపురి నియోజకవర్గ బి ఆర్ ఎస్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఎండపల్లి మండలం రాజారాంపల్లి ఎస్ ఆర్ గార్డెన్ లో సాయంత్రం 3 గంటల కు నిర్వహిస్తున్నట్లు పార్టీ శ్రేణు లు ప్రకటించాయి. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని స్థానిక ఎన్నికల పై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది.నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్త లు పాల్గొననున్నట్లు తెలిపారు.